నేడు యధావిధిగా పిజిఆర్ఎస్

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

కలెక్టరేట్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని అన్నారు. అర్జీదారులు వారి అర్జీలు Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే వాటికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100కి నేరుగా కాల్ చేయాలని తెలిపారు.

ప్రశ్నార్థకంగా ఉపాధి చట్టం..!

ఉపాధి హామీ చట్టానికి సవరణ పేరుతో తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం

నోరు మెదపని కూటమి సర్కార్, అదే బాటలో వైసిపి

ఉపాధి చట్టం పరిరక్షణకు నడుం బిగించిన సిపిఎం

నేడు భీమవరంలో సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - భీమవరం

ఎన్నో ఆందోళనల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలతో ప్రశ్నార్థకంగా మారబోతోంది. చట్టానికి సవరణల పేరుతో తూట్లు పొడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడబోతున్నా కనీసం కూటమి సర్కార్ నోరు మెదపడం లేదు. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన వైసిపి తమకెందుకులే అనే ధోరణిలో వ్యవహరిస్తోంది. అయితే నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం ఉపాధి చట్టం పరిరక్షణకు నడుం బిగించింది. ఇప్పటికే జిల్లాలో వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించి నిరసనలు హోరెత్తించింది. దీనిలో భాగంగా సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తోంది.

పార్లమెంట్‌లో ఉపాధి హామీ చట్టానికి కేంద్రం సవరణలు చేసింది. కేవలం మహాత్మాగాంధీ పేరు మార్పుతో ఆగలేదు. చట్టాన్ని మార్చేశారు. సవరణల పేరుతో భవిష్యత్ లేకుండా చేసేందుకు వ్యూహ రచన చేశారు. రాష్ట్రంపైనా ఆర్థిక భారం పడనుంది. మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపట్టే పనులకు కేంద్రం తన వాటాను తగ్గించింది. దీంతో ఈ పద్ధతిలో చేపట్టే పనులకు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు భరించాల్సి ఉంది. దీంతో గ్రామాల్లో చేపట్టే పనులు ఆగిపోతాయి. దీనిపై పాలకపక్ష నేతలు ఇప్పటికీ నోరువిప్పలేదు. కూటమి నేతలు మౌనం దాల్చారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టినా ఇక్కడ కనీసం తమ వైఖరి ఏంటో కూడా చెప్పడం లేదు. ప్రతిపక్ష వైసిపి కూడా దీనిపై స్పందించలేదు. అంటే ఈ చట్టం ఏమైనా తమకు పట్టదా? నిర్వీర్యం చేస్తున్నా పట్టించుకోరా? అన్నదే చర్చ సాగుతోంది. ఏలూరు జిల్లాలో 3.71 లక్షల ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉండగా, పశ్చిమలో 1,02,806 మొత్తం 4.71 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. అత్యధిక మంది గ్రామీణులకు ఉపాధి హామీ పనులే జీవనాధారం. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబర్ నెలాఖరు వరకూ పరిశీలిస్తే ఏలూరు జిల్లాలో 90.66 లక్షల పని దినాలు కల్పించగా, పశ్చిమలో 37.72 లక్షల పనిదినాలు కల్పించారు. యుపిఎ హయాంలో వామపక్షాల పోరాటంతోనే ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చింది. కరువు సమయాల్లో, పనులు లేని సమయాల్లో పేదలకు ఏటా వంద రోజులు పని దినాలు కల్పించాలన్నదే ఈ చట్టం ఉద్దేశం. కేంద్రమే దీనికి నిధులు మంజూరు చేస్తుంది. దక్షిణాది రాష్ట్రాల్లో చూస్తే ఏప్రిల్‌లోనే ఎక్కువగా ఈ చట్టం అమల్లో ఉంది. ఉపాధి పనులు చేపడుతుండటంతోపాటు మెటీరియల్ కాంపోనెంట్ కింద కొన్ని పనులు చేపడుతున్నారు. ఈ తరహా పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకూ పది శాతం మాత్రమే నిధులు ఇవ్వాల్సి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే పనులకు అందుబాటులో ఉన్న నిధులను మ్యాచ్ చేసి పనులు చేపడుతున్నారు. అయితే ఈ చట్ట సవరణలో ప్రమాదకరమైన అంశం ఏంటంటే మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపట్టే పనులకు కేంద్రం తన వాటాను తగ్గించింది. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుంది. అంటే గ్రామాల్లో పనులు చేపట్టలేరు. ఇటీవల సిమెంటు రోడ్లు, డ్రెయిన్లు గ్రామాల్లో ఎక్కువగా చేపట్టారు. భవిష్యత్తులో ఈ తరహా పనులు చేపట్టలేరంటే భారం కానుంది.

నేడు భీమవరంలో రౌండ్ టేబుల్ సమావేశం

జెఎన్‌వి.గోపాలన్, సిపిఎం జిల్లా కార్యదర్శి

నిరుపేదలకు వరంలా ఉన్న ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అయిపోతున్నా పాలక పక్షాలు కనీసం నోరు విప్పడం లేదు. బిజెపి ప్రభుత్వానికి టిడిపి, జనసేన, వైసిపి దాసోహం అయిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలకు అనుకూలంగా ఉన్న ఏ చట్టాన్ని రూపొందించినా రాష్ట్రంలో వాటికి మద్దతుగా నిలుస్తున్నారే తప్ప వ్యతిరేకించిన దాఖలాలు ఎక్కడా లేవనే విమర్శలు ఉన్నాయి. అయితే నిరంతరం ప్రజల పక్షాన వారి సమస్య పరిష్కారానికి పోరాడుతున్న సిపిఎం, ప్రజా సంఘాలు మాత్రం ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు నడుం బిగించాయి. ఇప్పటికే ఆందోళనలకు పిలుపునిచ్చాయి. ఉపాధిహామీ చట్టం నిర్వీర్యం చేసేందుకు కేంద్రం తీసుకునే చర్యలకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నాయి. దీనిలో భాగంగా భీమవరం మెంటేవారితోటలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించబోయే రౌండ్ టేబుల్ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పేద సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న సంస్థలు, దళిత, సామాజిక సంఘాలు, అభ్యుదయ వాదులందరూ హాజరుకావాలి. ఈ సమావేశంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు.

దాళ్వా సాగుపై ఆశలు..!

ఖరీఫ్‌లో మొంథా తుపానుతో తీరని నష్టం

రెండు జిల్లాల్లో 32 వేల ఎకరాల్లో పంట నష్టం

మిగిలిన పంట దిగుబడి రాక పెట్టుబడులు రాని పరిస్థితి

రెండు జిల్లాల్లో దాదాపు మూడున్నర లక్షల ఎకరాల్లో దాళ్వాసాగు

కౌలురైతులకు ప్రభుత్వ అండ కరువు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లా రైతాంగం దాళ్వా సాగుపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఖరీఫ్ సాగులో నష్టాల నుంచి బయటపడాలంటే దాళ్వాలో వచ్చే దిగుబడే ప్రధానమంటూ రైతులు చెబుతున్న పరిస్థితి. దీంతో దాళ్వా సాగుపై ఉత్కంఠ కొనసాగుతోంది. దాళ్వాలో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 3.50 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపడుతున్నారు. ఇప్పటికే నారుమడులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో వారం, పది రోజుల్లో పలు ప్రాంతాల్లో దాళ్వా నాట్లు ప్రారంభమయ్యే పరిస్థితి ఉంది. దాళ్వాసాగులో దిగుబడులు ఆశాజనకంగా వస్తేనే రైతులకు ఊరట లభిస్తుంది. లేకపోతే అన్నదాత అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడనుంది. ఖరీఫ్‌లో రెండు జిల్లాల వ్యాప్తంగా 4.25 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. అంతా సక్రమంగా సాగుతోందని రైతులు ఎంతగానో సంతోషించారు. పంట చివరి దశకు చేరే సమయంలో నవంబర్‌లో విరుచుకుపడిన మొంథా తుపాను రైతుల ఆశలను చిదిమేసింది.

పశ్చిమగోదావరి జిల్లాలో 20 వేల ఎకరాలు, ఏలూరు జిల్లాలో 12 వేల ఎకరాల్లో దాదాపు 32 వేల ఎకరాల్లో రైతులు పంటను కోల్పోయారు. 33 శాతంపైగా దెబ్బతిన్న పంటను మాత్రమే అధికారులు పంట నష్టం కింద లెక్కించారు. ఈనిక, పొట్ట దశలో తుపాను విరుచుకుపడడంతో తాలు ఎక్కువగా రావడంతో దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపింది. కొన్నిచోట్ల ఎకరాకు 30 నుంచి 32 బస్తాల దిగుబడి రాగా, పలుప్రాంతాల్లో 20 నుంచి 25 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చింది. రైతులు ఎకరాకు రూ.40 వేలకు పైగా పెట్టుబడులు పెట్టారు. రెండు జిల్లాల్లో 80 శాతం కౌలురైతులే సాగు చేస్తున్నారు. దీంతో కౌలుపోను రైతులకు పది నుంచి 15 బస్తాలు మిగలడమే గగనంగా మారింది. రైతుల చేతికి రూ.25 వేలలోపే ఆదాయం వచ్చింది. దీంతో రైతులు ఎకరాకు రూ.15 వేల వరకూ నష్టపోయిన పరిస్థితి నెలకొంది. ఎరువుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగిపోవడంతో వ్యవసాయ పెట్టుబడులు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు చేపల చెరువుల తవ్వకంతో ఉన్న పొలాలకు కౌలుసైతం భారీగా పెరిగిపోయింది. కొన్ని ప్రాంతాల్లో పంటకు ఎకరాకు 17 నుంచి 20 బస్తాలు తీసుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. ఒకపక్క దిగుబడులు తగ్గిపోవడం, మరోపక్క పెట్టుబడి, కౌలు పెరిగిపోవడంతో కౌలు రైతులకు అప్పులే శరణ్యంగా మారాయి. ఖరీఫ్‌లో ఐదెకరాలు సాగు చేసిన రైతు దాదాపు రూ.లక్ష వరకూ నష్టపోయిన పరిస్థితి నెలకొంది. దాళ్వా పంట వచ్చేసరికి అప్పులకు వడ్డీ తడిసి మోపుడుకానుంది. దీంతో కౌలు రైతులంతా దాళ్వా సాగుపైనే గంపెడాశలు పెట్టుకున్నారు. దాళ్వాలో ఎకరాకు 50 బస్తాలకు పైగా దిగుబడి వస్తేనే రైతులు బయటపడే పరిస్థితి ఉంటుంది. దీంతో దాళ్వాసాగు త్వరితగతిన పూర్తిచేసేందుకు రైతులు వేగంగా ముందుకు సాగుతున్నారు. సంక్రాంతికి ముందే నాట్లు నాటితే దిగుబడి బాగా ఉంటుందని రైతులు చెబుతున్నారు.

కౌలు రైతులకు ప్రభుత్వం అండ కరువు

ప్రభుత్వాలు మారినా కౌలు రైతుల బతుకుల్లో మాత్రం మార్పురావడం లేదు. ఎన్నికల్లో కౌలు రైతులకు న్యాయం చేస్తామంటూ హామీలు గుప్పించడం, గెలిచిన తర్వాత పట్టించుకోకపోవడం పాలకులకు పరిపాటిగా మారింది. కౌలుకార్డులు జారీ నుంచి, పంట రుణాల వరకూ అన్నింటా కౌలురైతుల పట్ల ప్రభుత్వం తీవ్ర వివక్ష ప్రదర్శిస్తోంది. పంటనష్టం, బీమా పరిహారం వంటివి సైతం సాగు చేసిన కౌలు రైతులకు అందించడం లేదు. పెట్టుబడి సాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రూ.20 వేల సాయం కూడా కౌలు రైతులకు ఇవ్వడం లేదు. దీంతో వ్యవసాయ సాగులో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కొనసాగుతున్నాయి. సాగు చేసే రైతులకు ప్రభుత్వం సాయం అందించే విధంగా మార్పులు వస్తే తప్ప కౌలురైతులకు న్యాయం జరిగే పరిస్థితి ఉండదు. ఇప్పటికైనా ప్రభుత్వం సాగుచేసే రైతుకు అండగా ఉండాలని అంతా కోరుతున్నారు. లేకపోతే భవిష్యత్తులో వ్యవసాయం చేసేందుకు రైతులు కరువయ్యే పరిస్థితి రానుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

మంత్రి రామనారాయణ రెడ్డి, పిడిఎఫ్ ఎంఎల్‌సి గోపీమూర్తి

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి రామ నారాయణరెడ్డి

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి శ్రీనివాస్‌వర్మ

భీమవరంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంఎల్‌సి గోపీమూర్తి

ప్రజాశక్తి - పోడూరు

ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టడం వల్ల పోలియో మన దేశంలో పూర్తిగా లేకుండా చేయగలిగామని దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తెలిపారు. కవిటం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం వద్ద పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియోను కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. పక్క దేశాల్లో పోలియో ఛాయలు ఉండడం వల్ల పల్స్ పోలియో కార్యక్రమం ప్రభుత్వం చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ మాట్లాడారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రసాద్, వైద్యాధికారి శ్రీవాసవి, ఎంపిపి అధ్యక్షులు సుమంగళి సాగర్, సర్పంచి పూర్ణిమ పాల్గొన్నారు.

భీమవరం : భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా కొనసాగించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం మూడు రోజులపాటు 15 రాష్ట్రాల్లో 'పల్స్ పోలియో' కార్యక్రమాన్ని చేపట్టిందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఆదివారం భీమవరం నరసయ్య అగ్రహారంలోని బోండావీర్రాజు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మంత్రి శ్రీనివాసవర్మ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం 14 ఏళ్లుగా పోలియో రహితంగా ఉందని తెలిపారు. ప్రతి బిడ్డకూ పోలియో టీకా వేయడం అత్యవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ గీతాబాయి, మెడికల్ ఆఫీసర్ ఎస్‌విఎల్ఎన్.ప్రసాద్, ఎఎన్ఎం జ్యోతి, సీనియర్ సూపర్‌వైజర్ వరప్రసాద్, ఆశా వర్క్ జ్యోతి పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి పిలుపునిచ్చారు. భీమవరం చంద్రరావు స్కూల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి ఆదివారం ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏటా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. చిన్నారులు ఎదుగుదలలో ఎన్నో ఇబ్బందులు ఏర్పడతాయని, తల్లిదండ్రులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని తెలిపారు. ఏ చిన్నారీ అంగవైకల్యానికి గురికాకుండా వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన నిరసన

నిరసన తెలుపుతున్న సిపిఎం, ప్రజా సంఘాల నేతలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఉపాధి హామీ చట్ట సవరణ బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని, ఈ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి విబి జి రాంజీ బిల్లు వల్ల పేదలకు ఒరిగేందేమీ ఉండదని ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇటుకలగుంట గ్రామంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ కూలీలకు పట్టెడన్నం పెడుతున్న ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి, ఈ చట్టాన్ని రద్దుచేసి జిరాంజీ పథకాన్ని తీసుకొచ్చారని దీనివల్ల కార్మికులకు గానీ రాష్ట్రాలకు గానీ ఎటువంటి హక్కులూ లేవని తెలిపారు. పని గ్యారెంటీ లేదని కేంద్ర ప్రభుత్వ దయా దక్షిణ్యాల మీద ఆధారపడి ఉండాలని తెలిపారు. ఈ చట్ట సవరణ బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన వ్యవసాయ కూలీలు, పేదలు దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు మాట్లాడుతూ 2005కు ముందు ఈ చట్టం లేదని వామపక్షాల పోరాటం వల్ల అప్పుడున్న యుపిఎ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాలుపూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఏవో సాకులతో ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడం తగదని విమర్శించారు. మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పి.సత్యవతి మాట్లాడుతూ ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే మహిళలు చూస్తూ ఊరుకోరని, ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కండెల్లి రమేష్ బాబు, సిఐటియు నాయకులు సిరపరపు రంగారావు, వ్యకాస మండల కమిటీ సభ్యులు పాలుపూరి శ్రీనివాసరావు, ఉక్కుసూరి శ్రీనివాసరావు, పాసింవీర మని, బూసి శ్రీను, చిమ్మిరి కొండలరావు, గోక నాబోయిన లక్ష్మి, పాశం మంగ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయకుంటే చర్యలు

ఉగాది నాటికి నూరు శాతం లక్ష్యాన్ని చేరుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఆప్షన్‌త్రీ ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయకపోతే గుత్తేదారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. గుత్తేదారుల నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ఉగాది నాటికి పిఎంఎవై 1.0 కింద 11,859 ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాలపై సంబంధిత గుత్తేదారులతో, పిఎంఇవై 1.0 ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పిఎంఎవై 1.0 ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాలలో అజయ్ వెంచర్స్, పల్లా ఏసుబాబు, జి.వెంకటేశ్వరరావు నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుందని, ఇక నుండి ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేసి అప్పగించకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆప్షన్ త్రీ కింద 6,332 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,187 ఇళ్లను మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 5,145 ఇళ్లను పూర్తి చేయాల్సి ఉందన్నారు. మిగిలిన గుత్తేదారులు కూడా ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి అప్పగించాలన్నారు. పిఎంఎవై 1.0లో వివిధ కేటగిరీల కింద జిల్లా మొత్తం 56,210 గృహ నిర్మాణాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 37,821 గృహ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడంతో 72 శాతం మొత్తం లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. గృహ నిర్మాణాల ప్రగతిలో జిల్లా, రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలో నిలిచిందన్నారు. ఉగాది నాటికి 11,859 ఇళ్ల నిర్మాణాలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, వీటిలో ఆప్షన్ త్రీ కింద 5,078, సొంత స్థలం కలిగిన వారు 677, లేఅవుట్లలో 6,104 ఇళ్లు మొత్తం 11,859 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఉగాది నాటికి ఎట్టి పరిస్థితుల్లో 11,859 ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని నూరు శాతం పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఇళ్ల నిర్మాణాల గుత్తేదారులు, వారి ప్రతినిధులు, గృహ నిర్మాణ శాఖ డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీనియర్ నెట్ బాల్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

భీమవరం : భీమవరం బ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో ఆదివారం రాష్ట్రస్థాయి సీనియర్ నెట్ బాల్ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక జరిగాయి. ఈ ఎంపిక పోటీలను బ్రౌనింగ్ కళాశాల సెక్రటరీ మేడిది ఎస్తేరు ప్రియాంక ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు. క్రీడల్లో బాగా రాణించి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టతలు తీసుకురావాలని కోరారు. ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం మండలం వెదరేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్లో 10వ రాష్ట్రస్థాయి సీనియర్ నెట్ బాల్ పోటీలకు పురుషుల, మహిళల జట్ల ఎంపిక చేయడం జరిగిందని నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి విజయలక్ష్మి తెలిపారు. నెట్ బాల్ కోచ్ అసోసియేషన్ సభ్యుడు పి.దావూద్ ఖాన్, వి.వినీత్ జోసఫ్ కుమార్ పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులను బ్రౌనింగ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ప్రెసిడెంట్ మేడిది జాన్సన్, సెక్రటరీ ఎస్తేర్ ప్రియాంక, వైస్ ప్రెసిడెంట్ అబ్రహం, ప్రిన్సిపల్ కె.నవీన్‌కుమార్ అభినందించారు. జిఎన్‌విఎస్.విజయ్ కుమార్(కెప్టెన్), పి.శ్రీనివాసు(వైస్ కెప్టెన్), ఎ.వెంకటేష్, ఎస్.దానియేలు, బి.లీల మురళీకృష్ణ, కె.మణికంఠ, పిమిన్ను, డి.ఫణీంద్ర కుమార్, ఎం.ఎర్నెస్ట్, టి.దుర్గాప్రసాద్, జి.త్రినాథ్, ఎన్.విలియం, స్టాండ్ బైస్ కె.బాల సాయి రామకృష్ణ, కె.భాస్కర్ రావు, కె.దుర్గా గణేష్, కెఎస్‌వి.మణికంఠ, కె.హనోక్, జి.వరలక్ష్మి(కెప్టెన్), డి.నాగ నవ్య(వైస్ కెప్టెన్), కె.అక్షయ, కె.మానస, కె.శ్రీదేవి, ఎం.ఎస్తేరు, ఎన్.గంగాభవాని, టి.ఉమా భవాని, డి.జ్యోత్స్న నాగ సాయి, కె.రాము, కె.మౌనిక, పి.జ్యోతి స్టాండ్ బైస్ కె.భారతి, ఎన్.వర్షిత నాగ భద్ర, జి.లిఖిత, ఎం.బేబీ రాణి, ఎన్.వెంకట రేష్మ ఎంపికయ్యారు.

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలి

బిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యాన ప్రచారం

ప్రచారం చేస్తున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి - ఇరగవరం

ఈనెల 31 నుంచి విశాఖపట్నంలో జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యాన పొదరాడ గ్రామంలో వాల్‌పోస్టర్స్‌తో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఇరగవరం మండల కన్వీనర్ జిత్తుగా రామాంజనేయులు మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్చి వేసిందని, ఇది దుర్మార్గమైన చర్యని అన్నారు. పని గంటలను ఎనిమిది నుంచి 13 గంటలకు పెంచారని, కనీస వేతనం ఇవ్వకుండా బానిసత్వంగా పనులు చేయించుకొంటున్నారని, కార్మికులు పనిచేసే చోట సరైన రక్షణ గాని, సౌకర్యాలు గాని లేవని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, వాటిని వెంటనే ఆపాలని రామాంజనేయులు డిమాండ్ చేశారు. కార్మిక రక్షణ కోసం భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలకు విశాఖ వేదికగా ఉందని, ఈ మహాసభల్లో అనేక విషయాలు చర్చించి కర్తవ్యాలు రూపొందిస్తామని, కార్మికులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బోంతు నాగబాబు, జి.వెంకటేశ్వరరావు, పిల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలకు సమగ్ర ప్రణాళిక

రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి రామనారాయణ రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంఎల్‌ఎ పితాని

ప్రజాశక్తి - పెనుగొండ

భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉండేలా గోదావరి పుష్కరాల సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గోదావరి 2027 పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉండేలా అన్ని మౌలిక సదుపాయాలకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఆదివారం పెనుగొండ మండలం సిద్ధాంతం పెనుగొండ గ్రామాల్లో స్థానిక ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణతో కలిసి పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్ధాంతం గ్రామంలో పుష్కర ఘాట్ల దేవాలయాలను పరిశీలించారు. భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉండేలా పుష్కర ఘాట్ల విస్తరణ మరమ్మతులు, మౌలిక వసతులపై అధికారులకు దిశ నిర్దేశం చేశారు. సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో పుష్కర ఘాట్లు అవసరమైన అన్ని మరమ్మత్తు పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సిద్ధాంతం కేదారేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. నిధులు సమకూర్చి గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న టెంపుల్స్ అన్నీ కూడా సుందరీ కరణతో తీర్చిదిద్దుతామన్నారు. పెనుగొండ కోడిపందేల దిబ్బలో బ్రిడ్జి రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేసి, నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ దాసిరాజు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.హరి సూర్యప్రకాష్, తహశీల్దార్ జి.అనితకుమారి, సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నరసాపురం

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఛైర్మన్ సూర్యారావు

రైతుల ఇబ్బందులను గుర్తించి, వాటి పరిష్కారానికి త్రిసభ్య కమిటీ కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ సూచించారు. మండలంలోని పిఎం లంక సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా ఆదివారం పులపర్తి సూర్యారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు సభ్యులుగా కోడి వీర వెంకట సత్యనారాయణ, పొన్నమండ బాధ్యతలు చేపట్టారు. పాలకవర్గంతో కార్యదర్శి పి.వెంకట విజయ్ సూర్యకుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకూ ప్రభుత్వ పథకాలు అందేలా కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. సొసైటీని జిల్లాలోనే అగ్రగామిగా తీర్చిదిద్దాలని కమిటీ సభ్యులకు సూచించారు. టిడిపి ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, మాజీ ఎంఎల్ఎ జానకి రామ్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. రైతులకు సకాలంలో రుణాలు అందేలా చూడటంతో పాటు సొసైటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. అనంతరం పులపర్తి సూర్యారావు మాట్లాడుతూ నిస్వార్థంగా పనిచేసి రైతులకు, సొసైటీకి సేవ చేస్తానన్నారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం త్రిసభ్య కమిటీని ఎఎంసి ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, కడలి పద్మారావు, ఉప సర్పంచి పులపర్తి నాగరాజు, బళ్ల హనుమంత రావు, మైలా శివ కుమార్ అభినందించారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలపై పోరాడిన నేత శామ్యూల్

సంతాప సభలో సిపిఎం మండల కార్యదర్శి నరసింహమూర్తి

ప్రజాశక్తి - గణపవరం

సిపిఎం కార్యకర్త, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పీతల శామ్యూల్ కేశవరం ఏరియాలో వ్యవసాయ కార్మికుల సమస్యలపై పోరాడిన వ్యక్తి అని సిపిఎం మండల కార్యదర్శి పెచ్చెట్టి నరసింహమూర్తి అన్నారు. ఆదివారం కేశవరంలో జరిగిన శామ్యూల్ సంతాప సభలో పాల్గొని మాట్లాడుతూ శామ్యూల్ గ్రామంలో ఇళ్ల స్థలాలు, దళితుల సమస్యలపై 20 సంవత్సరాలుగా పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషిచేసినట్లు చెప్పారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎ.వెంకటరావు, రైతుసంఘ నాయకులు గుత్తుల శ్రీనివాస్, సిపిఎం నాయకులు పెచ్చెట్టి ఓంకారమ్మ, నరాలశెట్టి రామకృష్ణ, గ్రామ మాజీ సర్పంచి ఇంజేటి ప్రభాకరరావు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన ఆదివారం స్థానిక జయలక్ష్మి ఐరన్ షాపు వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వెల్లంకి నరేష్, కిలారి రవిబాబు మాట్లాడుతూ ఎఐఎజెఫ్ లయన్ ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్ పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కోశాధికారి కెవిఎస్.మూర్తి, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు వినియోగించుకోవాలి: హెచ్ఎం

ప్రజాశక్తి - ఆచంట

విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎఎంపిఎపి బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలయ్య అన్నారు. స్థానిక ఆచంట ఎఎంపిఎపి బాయ్స్ స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థులకు విజయవాడ ఎండోమెంట్స్ ఆధ్వర్యాన సీనియర్ అడ్వకేట్ వీర్ల శ్రీనివాసరావు విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచిగా చదువుకుని ఉన్నత స్థానాల్లోకి రావాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు బాలయ్య మాట్లాడుతూ పిల్లందరూ బాగా చదువుకుని మంచిగా స్థిరపడ్డాక ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మీరు కూడా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి బి.వెంకట రమణ, స్కూల్ టీచర్లు ధనలక్ష్మి, విజయలక్ష్మి, దుర్గాదేవి, విజయవాణి పాల్గొన్నారు.

చెట్ల నరికివేతపై ఫిర్యాదు

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని మాముడూరు పంచాయతీ పరిధిలోని బొక్కావారి పాలెం నుండి నత్తా రామేశ్వరం గ్రామ సరిహద్దు వరకు ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా సుమారు ఎనిమిది సంవత్సరాల క్రితం ఎన్ఇఆర్‌జిఎస్ నిధులతో ప్రభుత్వం నాటి పెంచిన చెట్లను ఇటీవల నరికించిన అగంతకులను శిక్షించాలని స్థానిక న్యాయవాది వీరవల్లి శ్రీధర్ గాంధీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మార్గంలో ఉన్న కొన్ని చెట్లలో ఒక వ్యక్తి తన పొలం పొడవునా రోడ్డుపై ఉన్నచెట్లను మొదలకు నరికినా స్థానిక అధికారులు పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఈమేరకు శనివారం జిల్లాలోని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్డుకు ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి కొబ్బరి, బాదం, ఎర్రచందనం, మోదిగ వంటి ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటించి, పెంచి పెద్ద చేసిందని వాటిని కొందరు నరికి వేస్తున్నా పట్టించుకోవడంలేదన్నారు. ఇది అలుసుగా తీసుకొని కొందరు రైతులు తమ పొలాల వద్ద ఉన్న చెట్లను కూడా నరికించే ప్రమాదం ఉందని తెలిపారు. తక్షణమే చెట్లు నరికివేతలో బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కాలువల ప్రక్షాళనకు చర్యలు : విప్

ప్రజాశక్తి - మొగల్తూరు

కాలువల ప్రక్షాళన వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. మండల కేంద్రం మొగల్తూరులోని ప్రధాన సాగునీటి కాలువను టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజుతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీటిని శివారు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో అందిస్తామని అన్నారు. ఆయన వెంట డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ గుబ్బల మారాజు, గుబ్బల నాగరాజు, పాల రాంబాబు, నిప్పులేటి తారక రామారావు, బోణం నరసింహారావు, బొల్లా చంటి, మెండు రాజేష్, బస్వాని ఏడుకొండలు, ఇంజేటి దానం, అందే కొండ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి నిధులు

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఆలయం నిర్మిస్తామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ఆలయాన్ని పరిశీలించారు. వందేళ్ల క్రితం నిర్మించిన ఆలయం శిథిలావస్థకు చేరుకొందని ఆలయాన్ని పున: నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ నిర్మాణం కోసం యాత్రికులు విరాళాల రూపంలో అందించారని, ప్రభుత్వం కూడా సహకరించి ఆలయాన్ని పునర్నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు, ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ వినతి మేరకు ఆలయానికి ఎంత ఖర్చైనా పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జెడ్‌పిటిసి సభ్యుడు ఉప్పలపాటి సురేష్ బాబు, సిద్ధాంతం డిసి ఛైర్మన్ తమ్మినీడి ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షుడు చిలుకూరి సీతారాం, జనసేన మండల అధ్యక్షుడు జవ్వాది బాలాజీ శ్రీనివాసు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

పెనుమంట్ర : మండల కేంద్రం పెనుమంట్ర గ్రామంలోని స్థానిక ఆక్వా ప్రముఖులు, పంచాయతీ ఉప సర్పంచి భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు, సాయిగీత దంపతులచే నిర్మించిన ధ్యానమందిరం తృతీయ వార్షికోత్సవం, అంతర్జాతీయ ధ్యాన దినోత్సవంను ఆదివారం ఇక్కడ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెంకు చెందిన యువగాయని సుస్మిత బృందం వారిచే అన్నమాచార్యుల కీర్తనలతో పాటు, రాయకుదురు గ్రామానికి చెందిన నృత్య ఉపాధ్యాయిని నార్కిడమిల్లి రేవతి ఆధ్వర్యాన చిన్నారుల కోలాట నృత్యప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కోలాట నృత్యం చేసిన చిన్నారులను, ఉపాధ్యాయులను, గాయని సుస్మితను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వందలాదిగా స్థానికులు హాజరై, ప్రదర్శనలు తిలకించారు.

సాగరతీరం.. కోలాహలం

మొగల్తూరు: మండలంలోని పేరుపాలెం సౌత్ గ్రామాల్లో విస్తరించిన బీచ్ ఆదివారం పర్యాటకులతో కలకలలాడింది. పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు ప్రత్యేక ద్విచక్ర వాహనాల్లో బీచ్‌కు ఉదయమే తరలివచ్చారు. పలువురు సముద్ర కెరటాలలో స్నానాలు చేశారు. చిన్నారులు ఒడ్డుకు కొట్టుకొస్తున్న కెరటాలతో ఇసుక తిన్నెలపై ఆటలాడుకున్నారు. యువత బీచ్ ఒడ్డున కబడ్డీ తదితర ఆటలు ఆడుకున్నారు. బీచ్ వద్దనున్న ఆలయాలను దర్శించుకుని సరివి, కొబ్బరి తోటల్లో సహపంక్తి భోజనాలు చేసి సేద తీరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

గణపవరంలో పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం చేపట్టిన వివిధ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 28వ వార్డు కడకట్ల అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వ్యయం చేసి పల్స్ పోలియో తదితర ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, చాపల రమేష్, పుల్లా బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, మెడికల్ సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కాళ్ల : ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని టిడిపి మండల అధ్యక్షులు ఆరేటి వెంకట రత్నప్రసాద్ అన్నారు. ఆదివారం దొడ్డనపూడి గ్రామంలో పలు అంగన్వాడీ కేంద్రాల్లో, ఎంపిపి పాఠశాలలో చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి గ్రామ అధ్యక్షులు కొల్లి లక్ష్మణ స్వామి, ఆరేటి కృష్ణ, బ్యాంక్ డైరెక్టర్ కొల్లి శ్రీనివాసు, దేశంశెట్టి మధు, ఆరేటి వీరన్న బాబు పాల్గొన్నారు.

గణపవరం : పోలియో మహమ్మారిని తరిమికొట్టాలని కొమ్మర గ్రామ సర్పంచి కురేళ్ల వెంకటరత్నం అన్నారు. ఆదివారం జల్లికొమ్మర పంచాయతీ వద్ద పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అయిదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియోను తరిమికొట్టాలని అన్నారు. పిప్పర పిహెచ్‌సి పరిధిలోని అన్ని గ్రామాల్లో పోలియో చుక్కలు వేస్తున్నట్లు డాక్టర్ శ్రీదివ్య చెప్పారు. పిల్లలకు పోలియో సోకకుండా తల్లిదండ్రులు చుక్కలు వేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిప్పర పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

పిఎంపి అసోషియేషన్ మండల కమిటీ ఆధ్వర్యాన పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోషియేషన్ అధ్యక్షులు ఎం.సత్యనారాయణ మూర్తి సరిపల్లి పంచాయతీ వద్ద పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కాశిపాడులో జిల్లా అధ్యక్షులు ఎఆర్‌కె.పరమేశ్వర్లు పోలియో చుక్కలు వేశారు.

ఆచంట : పోలియో వ్యాధిని సమూలంగా అరికట్టవలసిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హైందవి అన్నారు. ఆదివారం వల్లూరు, ఆచంట వేమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఆదివారం 95.86 శాతం పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి తెలిపారు. మొత్తం 36 బూతుల్లో 15 మంది సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

నరసాపురం : ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ సూచించారు. ఆదివారం నరసాపురం పట్టణంలోని పీచుపాలెం పార్క్ రోడ్డులో చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మందు చిన్నారుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందని, వైరస్ విస్తరించకుండా దోహదపడుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

పట్టణంలోని 2వ వార్డులో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు సందర్శించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఎఎంసి ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, పొన్నాల నాగబాబు, తిరుమాని గోవింద రాజు, తిరుమాని శశిదేవి, సంధి నరసింహారావు పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు మున్సిపల్ కార్యాలయం వద్ద, దేశాలమ్మ గుడి వద్ద రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యాన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్, పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి పి.నరేష్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మణిత్యాగి, ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు, మున్సిపల్ సిబ్బంది డిఇ కె.రాజశేఖర్, ఆర్ఐ బద్రీనాథ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, హెల్త్ ఎడ్యుకేటర్ సీతామాలక్ష్మి, సూపర్వైజర్ కడలి సత్తిబాబు పాల్గొన్నారు.

పెనుమంట్ర : చిన్న పిల్లలకు విధిగా పోలియో డ్రాప్స్ వేయించడం ద్వారా వారు భయంకరమైన పోలియో వ్యాధికి గురి కాకుండా నివారించవచ్చని మాజీ మంత్రి, ఆచంట అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు అన్నారు. మండలంలోని మార్టేరులో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన పోలియో డ్రాప్స్ శిబిరంలో పాల్గొని కొందరు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు పెనుమంట్ర జెడ్‌పిటిసి, రాష్ట్ర వైసిపి మాజీ మహిళా నేత కర్రి గౌరీ సుభాషిణి, మార్టేరు గ్రామ సర్పంచి మట్టా కుమారీ రాము, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వీరవాసరం : పిహెచ్‌సి పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం 96.5 శాతం పూర్తయినట్టు సిహెచ్‌ఒ.కొల్లి ప్రసాద్ తెలిపారు. 38 బూతుల ద్వారా మొత్తం 0-5 సం. పిల్లల లక్ష్యం 3,966 మందికి గాను 3,831 మందికి వేయడం జరిగిందన్నారు. పల్స్ పోలియో ప్రారంభ కార్యక్రమంలో తహశీల్దార్ ఎవి.రామాంజనేయులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు వేండ్ర దివాకర్, పిహెచ్‌సి సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : లంకలకోడేరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యాన పోలియో చుక్కల కార్యక్రమాన్ని లంకలకోడేరు సచివాలయంలో టిడిపి మండల అధ్యక్షులు పాముల రజనీకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో లంకలకోడేరు సొసైటీ అధ్యక్షులు పెనుమత్స సత్యనారాయణ రాజు, గ్రామ నాయకులు నెక్కంటి ఆదినారాయణ, ఆకుల బ్రహ్మాజీరావు, తాళ్లూరి విజయలక్ష్మి, డాక్టర్ గమిని దినేష్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పిహెచ్ఎన్ పి.ఎలిజిబెత్, సూపర్‌వైజర్లు జి.ఉదయ్ చందర్, ఎస్‌కె.అమలేశ్వరరావు పాల్గొన్నారు.

మొగల్తూరు : రెండు పోలియో చుక్కలతో చిన్నారుల్లో అంగవైకల్యం పోగొట్టవచ్చని విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. మండల కేంద్రం మొగల్తూరులోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని ఆయన టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజుతో కలిసి ఆయన ఆదివారం సందర్శించారు. 96 శాతం మందికి పోలియో చుక్కలు వేశామన్నారు. సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, ఉపసర్పంచి బోణం నరసింహారావు, సొసైటీ ఛైర్‌పర్సన్ నిప్పులేటి తారక రామారావు, గుబ్బల నాగరాజు ఉన్నారు.

తణుకు : పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం తణుకు మున్సిపల్ కార్యాలయం వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని 190 కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 27 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. భీమవరం దుర్గాపురంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండి : చిన్నారులను అంగవైకల్యం నుండి రక్షించి పోలియో రహిత సమాజాన్ని స్థాపించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించాయని మండల పరిషత్ అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, యండగండి గ్రామ సర్పంచి గోగులమండ చిన్న కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం ఉండి, యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ పి.లక్ష్మీ సునంద, డాక్టర్ బెన్నీ శామ్యూల్ అధ్యక్షతన నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీహరి నారాయణరాజు, చిన్న కష్ణమూర్తి మాట్లాడారు. యండగండి పిహెచ్‌సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

తాడేపల్లిగూడెం: స్థానిక వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఆదివారం సాయింత్రం పల్స్ పోలియో కార్యక్రమంపై పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేడపాటి వీర వెంకట రాఘవేంద్ర రెడ్డి, పులిమి లక్ష్మణరావు, కొత్త వీర్రాజు, కోరసక శ్రీను, అద్దంకి సురేష్ ఉన్నారు.

పాలకోడేరు : పోలియోను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకే ప్రభుత్వాలు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర ఐడిఎస్‌పి జాయింట్ డైరెక్టర్ ఎన్.మల్లేశ్వరి, డిఐఒ దేవసుధ అన్నారు. పాలకోడేరు పిహెచ్‌సి పరిధిలోని పాలకోడేరు, కుముదువల్లి గ్రామాల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని జాయింట్ డైరెక్టర్ ఎన్.మల్లేశ్వరి, డిఐఒ దేవ సుధా, డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్‌కు నాదిరాజు మురళీకృష్ణమరాజు, పాలకోడేరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు కొత్తపల్లి నాగరాజు, ఎంపిపి భూపతి రాజు సత్యనారాయణ రాజు, ఏడుకొండల రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి తగు సలహాలు అందించారు. పాలకోడేరు పిఎస్‌సి పరిధిలో 3,299 చిన్నారులు ఉండగా ఆదివారం 3198 మందికి 96 శాతం పోలియో చుక్కలు వేసి నట్లు పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు గులాబ్ రాజ్ కుమార్, డాక్టర్ స్వర్ణ నిరంజని, సిహెచ్‌ఒ సత్యనారాయణ, పిహెచ్ఎన్.కుమారి పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్.జగన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

పార్టీని ప్రారంభించిన పదేళ్లలోనే ఓ విజనరీగా తాను అనుకున్నది ప్రజలకు చేసి చూపించిన నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని వైసిపి జిల్లా మహిళ అధ్యక్షురాలు కోడె విజయలక్ష్మి అన్నారు. భీమవరంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించి 50 మంది మహిళలకు దుప్పట్లు, చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. విజయలక్ష్మి మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలకు ఆయన ఓ గుండె ధైర్యమని, ఆయన విలువలకు కట్టుబడిన నేత అని, మాటకు కట్టుబడే నేతగా ఉన్నాడని తెలిపారు. సిఎంగా పనిచేసిన సమయంలో 95 శాతం ఎన్నికల హామీలు నెరవేర్చిన ఘనత దేశంలో జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పేదల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చిందన్నారు. ఐదేళ్ల జగన్ పాలన, 18 నెలల కూటమి పాలన తేడా అర్థమవుతోందన్నారు. మాజీ కౌన్సిలర్, పట్టణ మాజీ అధ్యక్షులు కోడె యుగంధర్ మాట్లాడుతూ విజన్ అంటే 30 ఏళ్ల తర్వాత మనం ఉంటామో లేదో తెలియని వరకు చేసేది కాదని, మనం పరిపాలన చేసే సమయంలో ఓ విజన్‌తో పని చేయాలని చేసి చూపిన నేత జగన్ అన్నారు. అనంతరం 50 మందికి దుప్పట్లు, చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొత్స ధర్మ, జె.కృపావరం, బొమ్మిడి రాధిక, ఎం.మంగ, విజయదుర్గ, గుడుతురి రత్నం, షేక్ మస్తాని, ఎమ్‌డీ రిజ్వానా పాల్గొన్నారు.



భీమవరం టౌన్ : చీరలు పంపిణీ చేస్తున్న యుగంధర్

తాడేపల్లిగూడెంలో..



కాళ్ల : సర్టిఫికెట్స్ అందిస్తున్న పివిఎల్ నరసింహారాజు

గణపవరం : మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఉంగుటూరు మాజీ ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాస్‌రావు(వాసుబాబు) క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుమంట్ర : ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో అన్ని తరగతుల ప్రజలకు లబ్ధి చేకూర్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిది సుపరిపాలన అని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆదివారం మండలంలోని మార్టేరు వైఎస్ఆర్ బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి వైసిపి యూత్ నాయకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కర్రి గౌరీ సుభాషిణి, మార్టేరు సర్పంచి మట్టా కుమారీ రాము, ఉప సర్పంచి కర్రి వేణుబాబు, ఎంపిటిసి గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, సీనియర్ నాయకులు అల్లం బుల్లి రెడ్డి, భాస్కర రెడ్డి, బ్రహ్మేశ్వర రెడ్డి, సత్తిరెడ్డి విష్ణు కుమార్ రెడ్డి, కీర్తి తాతాజీ, పరిసర గ్రామాల నాయకులు, కార్యకర్తలు, జగన్ అభిమానులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో స్థానిక వైసిపి సీనియర్ నాయకులు తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యాన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తాడిపర్తి ప్రియాంక, ఉప సర్పంచి భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు, ప్రసన్న కుమార్, ఎంపిటిసి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వేడుకల సందర్భంగా వైసిపి నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

మొగల్తూరు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండలంలోని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలపల్లి రేవు రాంబాబు, బర్రె సామూరు, తిరుమాని సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, రేవు నాగకిషోర్, కోమటి తిప్పలు, బర్రె నరసింహులు, అల్లూరి రంగరాజు, తిరుమని సుబ్బారావు, కాళీపట్నం, పేరుపాలెం, కేపీ పాలెం, రామన్నపాలెం, శేరేపాలెం తదితర గ్రామాల్లో పార్టీ ప్రెసిడెంట్లు, నాయకుల ఆధ్వర్యాన కేక్‌లు కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. మండలకేంద్రం మొగల్తూరు లోని గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని అభిమానులు ఏర్పాటుచేసిన కేకును ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు కోసి ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం ద్విచక్ర వాహన ప్రదర్శనతో తరలి వెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, నాయకులు రేవు నారాయణ రాజు, లక్కు నారాయణరావు, కరేళ్ల ముక్తేశ్వరరావు, సిహెచ్ విపి.శ్రీనివాస్ ప్రసాద్, పువ్వాడ శేషగిరి, తన్నీడి గిరి, సంకు రాము, పాల రాంబాబు, కముజు రాంబాబు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నరసాపురం : జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నరసాపురం వైసిపి కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, రక్తదానం చేసిన వారికి గుర్తింపు కార్డు అందజేశారు. అనంతరం నరసాపురం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకట రమణ, ఎంపిపి మైలాబత్తుల సోని, బొక్కా రాధాకృష్ణ, పప్పుల రామారావు, నక్కా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమం అందాలని పోరాటం చేసిన ఒకే ఒక్క నాయకుడు వైఎస్.జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని వైసిపి రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ (ఆక్వా కల్చర్) వడ్డీ రఘురాం నాయుడు పేర్కొన్నారు. మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెంలోని ఆయన నివాసం వద్ద నుండి పెంటపాడు వరకు పెద్ద ఎత్తున బైక్, కార్లతో వైసిపి అభిమానులు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. అనంతరం పెంటపాడు వెలమపేటలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పడాల వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలసి కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ఆర్‌టిసి బస్టాండ్ వద్ద గలా కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆచంట : ప్రజా సంక్షేమ పాలన ప్రజల చెంతకు అందించిన ఏకైక నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వర రావు, జక్కంశెట్టి చంటి, జక్కంశెట్టి శ్రీరామ్, సుంకర సీతారామ్, కోటే శశి మధు, పెచ్చెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

కాళ్ల : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్యకర్తలకు సముచిత స్థానం దక్కుతుందని ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహారాజు అన్నారు. పెదఅమిరం వైసిపి కార్యాలయంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎఎస్ఎన్.రాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పివిఎల్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉండి, ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు మండలాల పార్టీ అధ్యక్షులు పివిఆర్‌కె.ఆంజనేయరాజు, అంబటి రమేష్, గణేశ్న రాంబాబు, చల్లబోయిన పాపారావు, జెడ్‌పిటిసిలు యండగండి శ్రీను, రణస్థల కనకదుర్గ మహంకాళీ, పార్టీ నాయకులు వేగేశ్న జయరామకృష్ణంరాజు, మంతెన వెంకట సునీల్ వర్మ, చేకూరి నరేంద్ర వర్మ, పెన్మెత్స శ్రీనివాసరాజు, కోలమూరు రాజేష్, పెనుమత్స రంగరాజు, గుండు నాగేశ్వరరావు, డొక్కు సుబ్రమణ్యం, కె.అనిత, బి. ప్రమీల, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

పోడూరు : మండలకేంద్రం పోడూరులో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకను వైసిపి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి శెట్టిబత్తుల సువర్ణ రాజు, గ్రామ ప్రముఖులు చేకూరి సూరిబాబు, వైసిపి నాయకులు పోతుమూడి రామచంద్రరావు, రుద్రరాజు శివాజీ రాజు, ఎంపిటిసి పోడూరి నాగరాజారావు పాల్గొన్నారు.

పెనుగొండ : ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఆశాకిరణం జగన్మోహన్‌రెడ్డి అని చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆదివారం పెనుగొండ గాంధీ బొమ్మ సెంటర్లో జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు రక్తదానం, అన్న సంతర్పణ నిర్వహించారు. వైసిపి నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు భీమవరంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటన

భీమవరం : భీమవరంలో ఈనెల 22న కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పర్యటించనున్నారు. ఉండి బైపాస్ రోడ్డులో జడ్డు బ్రహ్మాజీ కళ్యాణ మండపం ఎదురుగా ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కాంశ్య విగ్రహం ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఎంఎల్ఎ రామాంజనేయులు, ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్ నాయకులు పాల్గొనున్నారు.

తెరుచుకున్న ఉండి రైల్వే గేటు

ఉండి: జాతీయ రహదారి 165 నుండి రైల్వే గేట్‌పైన నిర్మించే ఆర్ఒబి నిర్మాణ పనుల్లో భాగంగా ఈనెల 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉండి రైల్వే గేటును మూసివేశారు. ఆదివారం రైల్వే గేటును తెరవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. వాహనాల రాకపోకలు యధాతథంగా కొనసాగాయి.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పిన్నమనేని గంగాధరరావు** తండ్రి: **పిన్నమనేని రామకృష్ణారావు,** వయస్సు : 48సం||లు, **నివాసం:**అల్లిపల్లి గ్రామం, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఏలూరు జిల్లా, చింతలపూడి సబ్ డి.లో చేరిన చింతలపూడి మండలం, అల్లిపల్లి పంచాయితీలోని, అల్లిపల్లి గ్రామం తాలూకు జిరాయితీ మెరక, నా స్వార్జితం బాపతు ఆస్థి అయియుండి లోగడ ది. 25-3-2022 న పిన్నమనేని గంగాధరరావు గారి వల్ల శ్రీ చింతలపూడి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం. 2398/2022 రు గా రిజిస్టరీ కాబడిన శెటిల్‌మెంట్ దస్తావేజు రీత్యా నాకు సర్వ హక్కులతో సంక్రమించబడి నేటి వరకు నా సంపూర్ణ స్వేదీన హక్కు భుక్తములో గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా సర్వే నెం. 92-2రు దాఖలా చ||గ|| 1200 లు చ||గ|| 1000 లు, **డాక్యుమెంట్ నెం. 3821/2025** స్థలములో గల రేకుల షెడ్డు గల స్థలమునకు హద్దులు : **తూర్పు :** దారి, **దక్షిణము :** ఆర్ అండ్ బి రోడ్డు, **పడమర :** మూలకాల లక్ష్మణ వగైరాల భూమి, **ఉత్తరము :** మిగిలిన నా తాలూకు స్థలం.

గండ్ర దీనదయాళ్, అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, సెల్ : 9848578963

పొలం డాక్యుమెంట్‌లు పడిపోయినవి

తూ.గో.జిల్లా ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామంకు చెందిన కొరిపల్లి మీనాక్షి భర్త కొరిపల్లి సూర్య ప్రకాష్ రావు, డోర్ నెంబర్ 3-271/2, తెలియజేయునది ఏమనగా ప.గో.జిల్లా పోడూరు మండలం పండితవిల్లూరులో మాకు సంబంధించిన పొలం ఆచంట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ది.06-07-1989 తేదీన 984/1989 గా రిజిస్టర్ అయి ఉంది. ఈ పొలంకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్‌లు పోడూరులో బ్యాంక్ లోన్ కోసం తీసికొని రాగా ది.13-12-2025న పోడూరులో పడిపోయినవి. ఈ ఒరిజినల్ డాక్యుమెంట్‌లు ఎవరికైనా దొరికిన పై అడ్రస్‌లో అందజేయగలరు.

సెల్ 9392770213

PUBLIC NOTICE

Under the instructions of my client M/s.Shriram Finance Ltd. Aswaraopeta Branch Rep by its Branch Manager it is stated that Smt.Gurajana Hema, W/o.Nagaraju, 32 Yrs, Business, R/o.Satyanarayana peta, Eluru town and Mandal, Eluru District, is creating mortgage against her property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SCHEDULE OF THE PROPERTY

Vacant house place of an extent of 145.2 Sq.Yards or 120.51 Sq. Meters in R.S.No.345 near Door No.1-62 Situated at Chekkapalli Village, Musunuru Mandal, Eluru District bounded by :
East : CC Road
South : House of Yagam Srinivasa Rao
West : House of Gurram Bujji
North: House of Banda Venugopala Rao

P.GANESH BABU
Kothagudem Advocate, Kothagudem.
Dt.21-12-2025 Cell: 98492 46278

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT: HYDERABAD.
O.S.No.2624 of 2022

Between:
Union Bank of India, [A Govt. of India undertaking] [formerly] Andhra Bank Credit card Division rep. by its, Senior Manager Koti, Sultan Bazar, Hyderabad.
...Plaintiff.
AND
Mr. Tolety Ravi Krishna
....Defendant.

Mr. Tolety Ravi Krishna,S/o Mr.T.Rama Murthy, Aged 62years,Occ; Govt. Teacher Appalarajugudem, T.Narsapur mandal, West Godavari District 534456
Or
Mr.Tolety Ravi Krishna, T.G.T. Science teacher, APR School, Appalarajugudem, T.Narsapuram mandal. West Godavari District-534456.

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No.2624 of 2022 on the file of Hon'ble II Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs.1,62,734.69 pertaining to your credit card no. 4373-7820-4742-5008. You are therefore directed to appear in person or through Advocate on 08.01.2026 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18, Chikkadapalli,Hyderabad.
Cell:98496-65587